క్లుప్తంగా...

ఎలక్ట్రికల్ కార్మికుల సంక్షేమానికి కృషి

రామంతాపూర్: రాష్ట్రంలోని ప్రైవేట్ ఎలక్ట్రికల్, టెక్నీషియన్స్‌ల సంక్షేమానికి కృషి చేస్తానని ఇటీవల తెలంగాణ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ యూనియన్‌కు అధ్యక్షుడిగా ఎన్నికైన ఎం.రఘు అన్నారు. ఆదివారం రామంతాపూర్‌లో ఆయన ఎలక్ట్రికల్ వృత్తిలో ప్రతిభ కనబరిచిన వారికి అభినందనలు తెలియజేసి ప్రశంసాపత్రాలను అందజేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి విఠల్ ప్రసాద్ నాయుడు, ట్రెజరర్ చంద్రశేఖర్ నాయుడు, ఉపాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ వెంకటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ నందు శ్రీనివాస్‌రావు ఉన్నారు.

బ్రహ్మోత్సవాలు



గౌతంనగర్: మిర్జాల్‌గూడలోని శ్రీ భక్తాంజనేయ సేవ బృందం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆదివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారు మాకపు అలంకారం, శయనాలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

మల్కాజిగిరి ఏసీపీకి స్వల్ప అస్వస్థత

ఉప్పల్: మల్కాజిగిరి ఏసీపీ ఆకుల శ్రీనివాస్‌రావు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఆయనను వెంటనే చికిత్స నిమిత్తం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. ఏసీపీ విధుల్లో ఉండగానే తన కార్యాలయంలో అస్వస్థతకు గురైనట్లు సమాచారం. స్వల్పంగా గుండెపోటు వచ్చినట్లు అనుమానంతో సిబ్బంది ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స అనంతరం ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు సన్నిహితులు వివరించారు.

నీటి గుంటలో పడి వ్యక్తి మృతి

మల్కాజిగిరి: నీటి గుంటలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మహ్మద్ అన్వర్ నజీమ్ (33) ఆదివారం ఉదయం మౌలాలిలోని నీటి పంజబాబా దర్శనానికి కుటుంబసభ్యులతో కలిసి వచ్చారు. దర్గా దగ్గర ఆడుకుంటున్న నజీమ్ మూడేళ్ల కుమారుడు ప్రమాదవశాత్తు నీటిగుంటలో పడ్డాడు. అతడిని కాపాడేందుకు తల్లి కూడా నీటి గుంటలోకి దిగింది. వారిద్దరినీ కాపాడిన నజీమ్ గుంతలో పడి మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించామని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై తెలిపారు.



గౌతంనగర్‌లోని దుర్గా అసోసియేట్స్‌లో..



ఉత్తంనగర్‌లోని దుర్గా జ్యోతిష్యాలయంలో చండీహోమం

మహా దుర్గ నమోస్తుతే !

ఉప్పల్/మల్కాజిగిరి జోన్ల బృందం: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం ప్రత్యేక పూజలతో పాటు 8వ రోజు శ్రీ శారదా అమ్మవారికి మహా దుర్గ అమ్మవారిని అలకరించామని ఆలయ ధర్మధికారి పండరినాథ్ తెలిపారు.

◆ గాంధీపార్కులో జై భవానీ ఫ్రెండ్స్ అసోషియేషన్ నిర్వాహకుడు జగదీష్‌గౌడ్ ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద మంత్రి మల్లారెడ్డి కుమార్తె మర్రి మమతా రాజశేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

◆ ఓల్డ్ మల్కాజిగిరిలోని గురుబాల భక్త బృందం నిర్వాహకుడు శోభన్‌బాబు ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద హోమం నిర్వహించారు.

◆ మల్లికార్జున్‌నగర్ మల్లన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఉత్తమ్‌నగర్‌లోని దుర్గా జ్యోతిష్యాలయంలో నిర్వాహకులు మూగు నాగరాజుశర్మ ఆధ్వర్యంలో చండీహోమం నిర్వహించారు.

◆ వినాయక్‌నగర్ డివిజన్ దినకర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో లైటినింగ్ స్టార్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు.

◆ మువ్వా గోపాల యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హోమం నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు కొంద్రంపల్లి గిరిబాబు, మాధవి, శంకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మహా దుర్గ అలంకరణలో శారదా అమ్మవారు



హోమంలో పాల్గొన్న భక్తులు



పూజల్లో మర్రి మమతారాజశేఖర్‌రెడ్డి



దినకర్‌నగర్‌లో..



అశోక్‌నగర్‌లో..



గౌతంనగర్‌లో కార్పొరేటర్ సునీతారాముయాదవ్



మల్లికార్జున్‌నగర్ మల్లన్న దేవాలయంలో..

ఉప్పల్‌లో బండారి విస్తృత ప్రచారం



హబ్సిగూడలో బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో బండారి లక్ష్మారెడ్డి



బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న బండారి లక్ష్మారెడ్డి, రాగిడి తదితరులు

ఉప్పల్: ఉప్పల్ సర్కిల్ పరిధిలో బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆదివారం ఉప్పల్ డివిజన్ పరిధిలో ఆదర్శనగర్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం చిలుకానగర్ డివిజన్‌లో నిర్వహించిన సద్దుల బతుకమ్మ, దాండియా కార్యక్రమానికి లక్ష్మారెడ్డి హాజరై దాండియా ఆడారు.

ఉప్పల్ డివిజన్ నుంచి భారీగా చేరికలు..

జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి సమక్షంలో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దాదాపుగా 100కు పైగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమాన్ని అందించే పార్టీలకు ప్రజలు అండగా నిలబడతారన్నారు. చిన్న,పెద్ద కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. భాస్కర్, ఆకుల మహేందర్, మేకల హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమమే బీఆర్‌ఎస్ లక్ష్యం..

హబ్సిగూడ: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీఆర్‌ఎస్ పనిచేస్తుందని ఉప్పల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. హబ్సిగూడలో కాలేరు జైనపీస్ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, నాయకులు బీవీ.చారి, లక్ష్మీనారాయణ, యాదగిరి, మనోహర్, నాని పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీ ఫేస్–2కి చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఎండీ.ఆల్తాఫ్ ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. నాయకులు తండా వాసుగౌడ్, రాపోలు సతీష్, కటర్ల భాస్కర్, దయాకర్‌రెడ్డి, ఉస్మాన్, జబ్బర్, బాసిత్ తదితరులున్నారు.

◆ మల్లాపూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బీఆర్‌ఎస్ నాయకులు బైరపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆదివారం ఉప్పల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, నాయకులు కటర్ల భాస్కర్ తదితరులున్నారు.



బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

ప్రజా సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం..

మల్కాజిగిరి: ప్రజా సంక్షేమమే కేసీఆర్ లక్ష్యంగా పనిచేస్తున్నారని పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సఫిల్‌గూడ లేక్ పార్కు, పలు కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా మన రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు లేవన్నారు. ఈసారి మేనిఫెస్టోలో పేదలకు పెద్దపీట వేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను ప్రజలు ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ఇన్‌చార్జ్ జితేందర్ రెడ్డి, కార్పొరేటర్ మురుగేష్, వెంకన్న తదితరులున్నారు.



సఫిల్‌గూడ లేక్ పార్కు వద్ద ప్రచారం చేస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

దసరా ఉత్సవాలకు ఉప్పల్ స్టేడియం సిద్ధం

ఉప్పల్: ఉప్పల్ మున్సిపల్ స్టేడియం దసరా ఉత్సవాలకు సిద్ధమైంది. ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రావణ దహన కాండ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేశారు. వీటితో పాటు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించే దసరా ఉత్సవాలు జమ్మీ పూజ, పాల పిట్ట దర్శనం లాంటి అనేక కార్యక్రమాలకు ఏర్పాట్లు పూర్తైనట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి భారీఎత్తున ప్రజలు తరలిరావాలని కోరారు.

24న రావణమేశా..

మల్కాజిగిరి: కళాభారతి కల్చరల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 24న నేరెడ్‌మెట్‌లో 46వ రావణమేశా నిర్వహిస్తున్నామని నిర్వాహకుడు కటికెల నరేష్ తెలిపారు. మంగళవారం సాయంత్రం జరిగే ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరవుతారని 40 అడుగుల రావణ దహనం చేస్తామన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



ఘట్‌కేసర్: ఆదివాసీల హక్కుల కోసం కృషి చేసిన రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని సూర్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం ఘట్‌కేసర్‌లో ప్రబుద్ధ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన అంబేడ్కర్‌ను గుర్తు చేసుకోవడం మన బాధ్యతగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగరావు, తోక బాలయ్య, మీసాల రాజేష్, ఎస్.బాలాజీ, బొడ్డు నర్సింగ్‌రావు, జహీరుద్దీన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'అరాచకాలను ఎదుర్కోడానికే బీఆర్‌ఎస్‌లోకి'

అల్వాల్: అరాచకాలను ఎదురుకోవడం కోసం బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నట్లు నక్క రాజశేఖర్‌గౌడ్ అన్నారు. ఆదివారం అల్వాల్‌లో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తన స్వార్థం కోసం ఎన్నికల సమయంలో బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారన్నారు. తన మాటవినని వారిపై ఎలాంటి చర్యలకైనా మైనంపల్లి పాల్పడుతారని ఆరోపించారు. ఎంతో కాలంగా కాంగ్రెస్‌లో ఉన్నానని మైనంపల్లి చేరికతో కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన వివరించారు. సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, డోలి రమేష్, శ్రీధర్‌గౌడ్, వరప్రసాద్, దేవేందర్‌రెడ్డి తదితరులున్నారు.



మాట్లాడుతున్న నక్క రాజశేఖర్‌గౌడ్

అలరించిన కూచిపూడి

ఉప్పల్: ఉప్పల్ మిని శిల్పారామంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలు ఆదివారం అంబరాన్నంటాయి. శిల్పారామం సిబ్బంది, స్థానికులు బతుకమ్మ ఆటలు ఆడి, పాడి వాయినం ఇచ్చుకున్నారు.అనంతరం మినీ థియేటర్‌లో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.





చెంగిచర్ల వెంకటాద్రినగర్‌లో బతుకమ్మతో మహిళ, చిన్నారి..



మేడిపల్లిలోని అనురాధ అపార్ట్‌మెంట్ సీ- బ్లాక్‌లో ..

సద్దుల బతుకమ్మ సందడి

ఉప్పల్, మల్కాజిగిరి జోన్ల పరిధిలో సద్దుల బతుకమ్మ వేడుకలు సందడిగా జరిగాయి. ఆదివారం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాటలు, కోలాటాలు, దాండియా తదితర ఆట పాటలతో హోరెత్తించారు. ప్రజా ప్రతినిధులతో పాటు కాలనీలు, అపార్ట్‌మెంట్లలో చిన్నారులతో సహా రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ల బృందం



మల్లాపూర్ వార్డు కార్యాలయం వద్ద బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి



బతుకమ్మ వేడుకలలో కార్పొరేటర్ మేకల సునీత యాదవ్



పిర్జాదిగూడలోని కళ జయ అపార్ట్‌మెంట్‌లో..



ఓల్డ్ అల్వాల్‌లో టీం సాయి ఆధ్వర్యంలో..



రిట్రీక్ కాలనీ శ్రీనివాస అపార్ట్‌మెంట్‌లో..

స్ట్రాంగ్‌రూమ్‌లో ఈవీఎంలు భద్రం..

ఉప్పల్: ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలను రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాలలోని స్ట్రాంగ్‌రూమ్‌లో ఎన్నికల అధికారులు భద్రపరిచారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి అభిషేక్ అగస్త్యా (ఐఏఎస్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి అత్యంత కట్టుదిట్టమైన భద్రతల మధ్య ఉప్పల్‌కు చేరవేశారు. 508 బ్యాలెట్ యూనిట్లు, 508 కంట్రోల్ యూనిట్లతో పాటు 569 వీవీ ప్యాడ్‌లను తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు. వీటన్నింటిలో రాజకీయ పార్టీల సమక్షంలో స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచినట్లు వివరించారు.

నియోజకవర్గానికి ఈవీఎంలు

రామంతాపూర్: శాసనసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గానికి ఈవీఎం మిషన్స్ ఫస్ట్ రాండమేషన్ తర్వాత 58 బ్యాలెట్ యూనిట్లు, 58 కంట్రోల్ యూనిట్లు, 569 టీబీ ప్యాడ్లు జిల్లా కలెక్టర్ కేటాయించారు. వీటన్నింటిని కలెక్టర్ కార్యాలయం నుంచి ఆదివారం పోలీస్ ఎస్కార్ట్ సమక్షంలో రామంతాపూర్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు తరలించారు. అనంతరం ఈవీఎంలను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచి సీల్ చేశారు. ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన ఎన్నికల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



వీవీ ప్యాడ్‌లను మార్చుతున్న ఎన్నికల అధికారులు

ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించుకునేలా చూడాలి





రూట్‌మార్చ్‌లో సీఐఎస్‌ఎఫ్, పోలీస్ సిబ్బంది

అల్వాల్: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకునేలా చూడాలని అడిషనల్ డీసీపీ మేడ్చల్ జోన్ ఇక్బాల్ సిద్దికి నూతన పారా మిలిటరీ సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజలతో మమేకమై ఇబ్బందులు లేకుండా మసులుకోవాలని వారిని ఉద్దేశించి మాట్లాడారు. ప్రజలు భయపడకుండా వారికి సహకారం అందించాలని, ఆందోళన చెందకుండా ఉండేందుకే రూట్ మార్చ్‌ను చేపట్టామన్నారు. పేయిట్ బషీరాబాద్ ఏసీపీ రఘునందన్‌రావు, మేడ్చల్ ఏసీపీ వెంకట్ రెడ్డి, సీఐఎస్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఏకే సింగ్, అల్వాల్ సీఐ ఆనంద్ కిషోర్, డీఐలు ప్రమోద్‌కుమార్, ప్రశాంత్, సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్యారంటీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రామంతాపూర్: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలోని గ్యారంటీ డిక్లరేషన్ ఇతర సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రామంతాపూర్‌లో కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గంలో గత రెండేళ్ల నుంచి తాను విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించానన్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ప్రతి డివిజన్‌లో క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. నెల రోజులు కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలు గెలుపుకోసం అహర్నిశలు కృషి చేయాలని ఆయన సూచించారు. డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ రఫీక్, సుర్వీ మురళీగౌడ్, శ్రీనివాస్‌యాదవ్, ఉపేందర్‌రెడ్డి తదితరులున్నారు.



మాట్లాడుతున్న పరమేశ్వర్‌రెడ్డి